
అడల్ట్స్ ఓన్లీ కథ A

# తొందరల వేదిక

''చల్లగాలి బావుంది, విండో గ్లాసెస్ పూర్తిగా తీస్తాను'' అతడు ఆమె మీదుగా వొంగి విండో గ్లాసెస్ పూర్తిగా తీశాడు. అతని ఊపిరి ఆమె చెంపలమీద వేడిగా తగిలింది.

అతడు అరవింద్, కొత్త పెళ్ళికొడుకు. ఆమె అతని భార్య అంకిత. బస్సులో పక్క పక్క సీట్లలో కూర్చుని వున్నారిద్దరూ.

కిటికీ తీయడంలో, బయట నుండి చలిగాలి ఫోర్స్‌గా లోపలికి వచ్చింది. గాలి తాకిడికి ఆమె పైట పైకి లేచి, అతడి ముఖాన్ని చుట్టేసి గిలిగింతలు పెట్టసాగింది. పైట చెంగును తన ముఖం మీద నుండి నెమ్మదిగా తీసి ఆమెకందిస్తూ, అల్లరిగా చూశాడామె కళ్ళలోకి.



అమిరపు విష్ణుప్రియ

అతడి చూపులు తేనె బాణాలై, ఆమె హృదిలో తియ్యగా నాటుకున్నాయి.

''దాహంగా వుంది, వాటర్ కావాలి'' అంటూ క్రిందికి వంగాడు అరవింద్. వాటర్ బాటిల్ బాస్కెట్‌లో వుంది. అది ఆమె పాదాల దగ్గరగా వుంది. ముందుకు వంగి, బాటిల్ తీసుకుంటూ ఆమె పాదాల వంక చూశాడు.

బంగారు రంగు పాదాలకు అందంగా తీర్చిదిద్దిన ఎర్రటి పారాణి, తళతళలాడే వెండి మంజీరాల రవళికి లయబద్ధంగా కొత్తగా అమరిన మెట్టెల సవ్వడి... కెందామరల లాంటి ఆ రెండింటిని ముద్దిడాలన్న కోర్కెను అదుపు చేసుకోలేక తన చేతులతో సుతారంగా పైకెత్తి, పెదాలతో మృదువుగా వత్తాడు. విద్యుత్తరంగాలు ఆమె పాదాల లోంచి గుండెలోకి జివ్వుమని పాకాయి.

ఒకప్రక్క కిటికీలోనించి వీస్తున్న మలయమారుతం మనసును ఆహ్లాదపరుస్తుంటే, బస్సు కుదుపులకి వెచ్చగా మెత్తగా అతని స్పర్శ తగిలీ తగలక, మరింత కావాలనిపించేలా ఆమెని ఉద్విగ్నపరుస్తోంది.

ఎంత విచిత్రం? నిన్న రాత్రి దాకా అతనెవరూ... తానెవరూ... రాత్రి పెళ్ళయిన వెంటనే అప్పగింతలు, ఆ వెంటనే అత్తగారింట్లో గృహప్రవేశం, ఆ యిల్లే ఒక మమతల కోవెల కాగా, అమ్మలా ఆదరిస్తున్న అత్తయ్యగారు, ఆప్యాయతను పంచే మామగారు, ముఖ్యంగా తన చిన్నారి ఆడబడుచు వసంత, వదినా వదినా అంటూ నా చుట్టే తిరుగుతూ నేను కట్టుకున్న చీర దగ్గ

ర్నుంచీ, వేసుకున్న నెయిల్‌పాలిష్ వరకూ అన్నింటినీ అపురూపంగా చూస్తూ నన్నసలు వదలటం లేదు. ఏ దేవకన్యో దివినుండి భువికి వచ్చి తన అన్నయ్యను పెళ్ళి చేసుకొని వదినగా వచ్చిందేమో నన్నంత మెరుపు ఆ పసికళ్ళలో... ఇక, నేను ఎప్పుడెప్పుడు ఒంటరిగా దొరుకుతానా, కొంతైనా తన ఆశ తీరకపోతుందా అని కాలుగాలిన పిల్లిలా నా రూమ్ చుట్టే తిరుగుతున్నాడు అరవింద్.

★ ★ ★

''అమ్మకేవో ఐటమ్స్ కావాలిట, సూపర్ మార్కెట్‌కెళ్ళి తెచ్చిపెట్టమ్మా వసూ!'' ఏదో ఒక పని కల్పించి అక్కడ్నించి చెల్లెల్ని పంపించాలని అతని ప్రయత్నం. అప్పుడు అతడు, తనే ఏకాంతంగా జంటగా ఆ గదిలో...

''అబ్బా! నేను వెళ్ళనన్నయ్యా నేనిక్కడే వుంటాను. వదిన దగ్గరే... ఇంకెవరినైనా పంపించమని అమ్మతో చెప్పు''

''ప్లీజ్ వసూ! నువ్వైతే బాగా సెలక్ట్ చేసి పట్టుకొస్తావని అమ్మ నిన్ను వెళ్ళమంది'' చుబుకం పట్టుకొని బతిమిలాడుతున్న ధోరణిలో అన్నాడు.

''సరేలే అయితే'' తల వూపుకుంటూ బయటకు నడిచింది వసంత.

అంతే... సుడిగాలిలా నన్ను చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసేశాడు అరవింద్. ''మన పెళ్ళయి ఇన్ని గంటలయింది. కానుకలేం లేవా?'' గారంగా అడిగాడు. ''ప్రస్తుతానికి ఈ చెర్రీఫ్రూట్‌తో సరిపెట్టుకుంటానులే...'' దగ్గరగా వచ్చి నా క్రింది పెదవిని తన చూపుడు వేలికి, బొటన వేలికీ మధ్యన యిముడ్చుకొని, నాలుగు నిముషాల పాటు అలాగే అధరామృతాన్ని గ్రోలుతూ...

''దిస్ ఈజ్ స్వీజింగ్ కిస్'' నేను తెరుకునే లోపలే... అల్లరిగా కన్నుకొట్టి హుషారుగా ఈల వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

★ ★ ★

''అంకితా త్వరగా రెడీ అయిరా, మా బాస్ యింటికి వెళ్ళాలి''

''నేను కూడా వస్తానన్నయ్యా'' అక్కడే వున్న వసంత హుషారుగా లేచింది.

''ఆ.. రా రా.. నీ ప్రోగ్రెస్ రిపోర్ట్ కూడా తీసుకొని రా, బాగా చీవాట్లేస్తాడు అంకుల్''

''అయితే నేను రానులే.. మీరే వెళ్ళండి'' ఉక్రోషంగా అంది.

''అదేమిటీ'' అర్థం కాలేదు అంకితకు.

## మినహాయింపు

**పెళ్ళయ్యాక ఎక్కడికైనా వెళితే మొగుడిని కూడా తీసుకెళ్ళడం ఆనవాయితీ. అయితే మనీషా మాత్రం తన భర్త, చిరకాల బాయ్‌ఫ్రెండ్ అయిన సెసిల్‌తో ఎక్కడికీ కలిసి వెళ్ళడం లేదు. 'ఆయన ఎప్పుడూ బిజినెస్ గురించి ఆలోచిస్తూంటాడు. త్వరగా నిద్రపోవడం అలవాటు. అందుకే నేను పార్టీలకి వెళతానంటే ఆయన కాదనరు.ఫ్రెండ్స్‌తో కలిసి పార్టీలకి వెళ్ళి నేను ఏ అర్ధరాత్రో ఇంటికి చేరుకుంటాను. ఆయన అప్పటికి నిద్రపోతూ ఉంటాడు' అంటోంది మనీషా. పెళ్ళయ్యాక కూడా ఆమె లైఫ్‌స్టయిల్ మారలేదన్నమాట.**

''మా బాస్ మా యింటికొచ్చినప్పుడల్లా వసంతను దగ్గర కూర్చోబెట్టుకొని తన స్టడీస్‌లో క్వొశ్చన్స్ అడుగుతూ వుంటాడు. ప్రోగ్రెస్ రిపోర్ట్ చెక్ చేస్తూ మార్కులు తక్కువ వస్తే కేకలేస్తాడు. ఆయనకు పిల్లల్లేరు. వసంత అంటే చాలా యిష్టం. చనువుగా మందలిస్తాడు. కానీ దీనికి మాత్రం హడల్. ఈమధ్య ఆయన వస్తాడని తెలిస్తే చాలు, ఫ్రెండ్స్ళకి తుర్రుమని పారిపోతోంది'' నవ్వుతూ చెప్పాడు అరవింద్.

'అదా అల్లరిపిల్లా! అసలు సంగతి' అన్నట్టుగా చూసింది అంకిత.

''సర్లేగాని అంకితా నువ్వు త్వరగా తయారయి రావాలి.''

''అలాగే ఐదు నిమిషాల్లో వచ్చేస్తాను'' లోపలికి నడిచింది అంకిత.

లేత పసుపురంగు దుస్తుల్లో అపరంజి బొమ్మలా తయారై వచ్చింది.

''మనం వెళ్ళేది సీ షోర్‌కి'' తన పక్కగా నడుస్తున్న ఆమె చేతిని తన చేతిలోనికి తీసుకొని చిన్నగా నొక్కుతూ చెప్పాడు.



''అదేంటీ? మీ బాస్ యింటికని చెప్పారుగా''

''అలా చెప్పకపోతే వసంత వూరుకుంటుందా? మనతో బాటే తయారవుతుంది''

''పోనీ పాపం! చిన్నపిల్ల రానివ్వవలసింది''

''ప్రొద్దుటినుండి దాన్ని దగ్గరే కూర్చోబెట్టుకొని బోలెడు కబుర్లు చెబుతూనే వున్నావుగా.. మరి నా సరదా ఎప్పుడు తీరుస్తావ్?''

కొంచెం కోపంగా వుందతనికి, తన ఆరాటం ఆమె గమనించటం లేదే అని. కోర్కెలు చెలరేగుతూ వుంటే, కొత్త పెళ్ళాం దగ్గరగా వుండాలని ఎవరికుండదు? అందుకే ఇలా.. ఈ ప్రయాణం.. వూరికి దూరంగా.. సముద్రానికి దగ్గరగా.. ఏకాంతంలో.. తన కాంత సన్నిధిలో..

బస్ ఆగిన కుదుపుతో ఆలోచనలలో నుంచి బయటపడ్డారిద్దరూ. బస్ దిగగానే పూలమ్ముకునే అవ్వ ఎదురయింది. ''అమ్మగారూ.. మల్లెపూలు తీసుకోండి. మంచి తాజా పూలు, ఇప్పుడే మాల కట్టినాను'' అంటూ తన బుట్టలోని

మల్లెమాల మొత్తాన్ని కవరులో వేసి అంకి తకివ్వబోయింది. పది మూరల దాకా వుంటాయవి. ''ఇన్ని పూలు నేనెక్కడ పెట్టుకోను. రెండు మూరలు చాలు నాకు'' అంది అంకిత.

''పెట్టుకోకపోతే సుట్టుకోండి అమ్మాయిగోరు. కొత్తగా పెళ్ళయినోరు, మీకు నేను సెప్పాల్నా?'' బోసినోటితో ముసి ముసిగా నవ్వుతూనే పూల కవర్ని అంకిత చేతిలో వున్న బాస్కెట్‌లో పెట్టే సింది.

''అవ్వకు నోట్లో పళ్ళు లేకపోయినా బుర్రలో చమత్కారాలు బాగానే వున్నాయి. వయసులో వున్నప్పుడు తాతని ఒక వూపు వూపి వుంటుంది'' నవ్వుతూ అన్నాడు

అరవింద్, అంకితకు మాత్రమే వినపడేలా. తన జేబులోనించి యాభై రూపాయల నోటు తీసి పూలవ్వ చేతిలో పెట్టాడు. నోటు తీసికొని బొడ్డు దగ్గర దోపుకుని తన చేతిసంచీలోనించి చిల్లర తీసి వ్వబోయింది అవ్వ.

''మంచి ఐడియా ఇచ్చావ్. ఆ చిల్లర నువ్వే వుంచుకో అవ్వా!'' అన్నాడు. నవ్వుకుంటూ ముందుకు నడిచారిద్దరూ.


ఎదురుగా మహాసముద్రం. ఎగిసిపడే ఉత్తుంగ తరంగాలు అతని వయసు పొంగుల్లా.. కొత్తదనం కొంత తగ్గి అతని చేతుల్లో తన చెయ్యి కలిపి చేరు వయిందామె. చాలాసేపు నీళ్ళలో ఆడుకున్నారి ద్దరూ.

చిన్నపిల్లల్లా రకరకాల భంగిమల్లో ఆమెని ఫోటోల్లో బంధించాడు అరవింద్. ఆ తర్వాత కొద్దిసేపటికి ఆకలి గుర్తొచ్చింది, దాహం వేసింది. వేడిగా ఏదో కావాలన్పించింది.

ఒడ్డున వున్న బాస్కెట్, బ్యాగ్ తీసికొని సరు గుడు తోటలోకి నడిచారిద్దరూ. బ్యాగ్‌లోని మంద పాటి బ్లాంకెట్ తీసి కిందపరిచాడు అరవింద్. బాస్కెట్‌లోని బాక్స్‌లోనించి స్నాక్స్, బిస్కెట్స్ తీసి పేపర్ ప్లేట్స్‌లో సర్ది, ఆమెకో ప్లేటు అందించి, తనొకటి తీసుకున్నాడు. ఫ్లాస్క్‌లోని వేడి వేడి టీని రెండు కప్పుల్లోనూ పోసి, తానొకటి తీసుకొని సిప్ చేయసాగాడు. ఆ చల్లని సాయంత్రం, సముద్రపు హోరు, పొడుగ్గా తల లూపుతున్న సరుగుడుచెట్ల సవ్వడి... వీటన్నిం టికీ వెలుగునిస్తూ అంకిత సాన్నిహిత్యం అతనికి కొత్తదైన వింత అనుభవం.

''బావుంది కదూ! ఇలా ఇక్కడ'' వేడి టీ గొంతులో దిగుతూ వుంటే, ఆమె కళ్ళలోకి మత్తుగా చూస్తూ అడిగాడు.

''చాలా బావుంది'' అతని కళ్ళలోకి సూటిగా




చూడలేక రెప్పలు వాల్చింది. బిడియపడే ఆ ముగ్ధత్వం అతని కెంతగానో నచ్చింది. అప్పుడే గమ నించాడామెని. నీళ్ళలో కెరింతలు కొట్టడం వల్ల చీర మోకాళ్ళ పైదాకా బాగా తడిసిపోయింది. తన ప్యాంటు పైకి మడుచుకోవడం వల్ల తడవలేదు. షర్టు భాగం నీళ్ళ తుంపర్లకి కొంత తడిసినా వెంటనే ఆరిపోయింది.

''చీర బాగా తడిసిపోయింది'' దగ్గరకొస్తూ చెప్పాడు.

''అదే ఆరుతుంది''

''ఆరుతుంది, ఇలా తీసి ఆరేస్తే'' అంటూ ఆమె నంటిపెట్టుకొని వున్న చీరను నెమ్మదిగా తొలగించి నాలుగువైపులా వున్న సరుగుడు చెట్లకి చుట్టూతా కట్టేశాడు.

బాస్కెట్‌లో వున్న కవరులోని మల్లెపూల మాలని బయటకు తీసి, అందులోని కొన్ని పూలని లాగేసి పక్కమీద పరిచాడు. ఒక్కక్షణం ఆమెకేం అర్థం కాలేదు.

అతనివంక తెల్లబోయి చూసింది. ''ఏమిటి మీరు చేస్తున్న పని?'' కంగారుగా అడిగింది. ''చుట్టూ డేరా కట్టి మనకి బెడ్‌రూమ్ అరేంజ్ చేశాను. ఇక్కడే మనకు శోభనం'' చెవి దగ్గరగా వచ్చి రహస్యంగా చెప్పాడు.

''మన శోభనం రేపు నిర్ణయించారు మన పెద్ద వాళ్ళు''

''ఈ పెద్దవాళ్ళకసలు బుద్ధిలేదు. రేపు రాత్రి దాకా ఎలా ఆగను, ఇలా వూరిస్తుంటే'' దగ్గరగా వచ్చాడు మరింతగా. జాకెట్టు తప్ప వేరే ఆచ్ఛాదన లేని మెడ క్రింది భాగాన్ని అప్రయత్నంగా చేతులతో కప్పుకుంది.

''నీ చేతులు చాలా చిన్నవి, నేను హెల్ప్ చేయనా?'' అంటూ ఆమె చేతులను తొలగించి తన చేతులను అడ్డుగా పెట్టాడు. సిగ్గుతో ముకుళిత పద్మమే అయి అతని గాఢ పరిష్వంగంలో ఒదిగిపో యిందామె.

ఆ సరాగాల సుమధుర డోలలో కాలం ఆగి పోగా వాళ్ళిద్దరి మధ్యా గంటలు నిమిషాల య్యాయి.

ముందుగా తేరుకున్న ఆమె పరిసరా లను గమనించేసరికి బాగా చీకట య్యింది. ''చాలా టైమయినట్టుంది. పదండి వెళదాం'' అంటూ లేచింది.

★ ★ ★

ఆ రోజే శోభనం. ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆ వూళ్ళోనే వుంటున్న అంకిత క్లోజ్ ఫ్రెండ్ రాగిణి, అంకితను ఆటప ట్టించటానికే అన్నట్టుగా వూడిపడింది. శోభనం గదిలోకి పాలగ్లాసుతో వెళుతున్న అంకితను గుమ్మం దగ్గరే ఆపేసింది. ''ఏయ్ అంకితా నిజం చెప్పవే? మీరు అరేంజ్ చేసుకున్న శోభనం ఎప్పుడో అయిపో యింది కదూ!'' చెవి పట్టుకొని సాగదీస్తూ అడి గింది.

నేరం బయటపడ్డ ఖైదీలా అంకితకు గుండెలది రాయి. అయినా బయటకు బింకం ప్రదర్శిస్తూ అంది.

''ఛ వూర్కోవే, పాడు అనుమానాలూ నువ్వూ. నిజంగా ఈరోజే మా ఫస్ట్‌నైట్?''

''ఆ ..బుకాయించకు. నాకు తెలుసులే.. ఇందాక నువ్వున్నావేమోనని మీ గదిలోకి వచ్చాను. అక్కడ మంచం మీద వున్న ఆల్బమ్ చూశానులే. సాగరతీరాలు.. సరుగుడు తోటలో మీ సరా గాలు.. అన్నీ తెల్సిపోయాయ్. అరవింద్ ఏమో అనుకున్నాను, అసాధ్యుడే సుమా!''

''నీకు దణ్ణం పెడతాను రాగిణీ! ఎవరితోనూ చెప్పకే, ప్లీజ్!'' గడ్డం పట్టుకొని అర్థిస్తున్నట్టుగా అంది.

రాగిణి నోట్లో నువ్వుగింజ కూడా దాగదు. ఎక్కడ ఈ విషయం బయటపెట్టేస్తుందోనని భయంగా వుంది అంకితకు.

''సరే ఎవరితోనూ చెప్పనులేగాని త్వరగా వెళ్ళు. బావగారు చాలాసేపట్నించి నీకోసం ఉవ్విళ్ళూ రుతూ ఎదురుచూస్తున్నారు'' అభయమిస్తున్న ట్టుగా ఫోజు పెట్టి చిలిపిగా కన్నుగీటింది. రాగిణి అలా చెప్పినప్పటికీ, లోలోపల భయపడ్తూనే గది లోకి అడుగుపెట్టింది అంకిత.

★ ★ ★

మరుసటిరోజు అంకిత భయపడినంతా అయింది. స్నానాల గదిలోకి వెళుతున్న ఆమెకి, ''ఏం పిల్లలో ఏమోనమ్మా ఈ కాలపు పిల్లలు. హవ్వ హవ్వ.. అస్సలు ఆగలేరు.

మా కాలంలో మేము ఎరుగుదుమా ఇటు వంటి తొందరపాటు పనులు!'' అంటూ బుగ్గలు నొక్కుకుంటున్న నాయనమ్మ సణుగుడు వినప డ్తూనే వుంది.

☆